vyoma.net

## 31 August 2018 Current Affairs

BIMSTEC: Bay of Bengal Initiative for Multi-Sectoral Technical and Economic Cooperation

Countries: Bangladesh, India, Myanmar, Sri Lanka, Thailand, Bhutan and Nepal.

కఠ్మాండు: ప్రధాన రంగాల్లో బిమ్‌స్టెక్ సభ్యదేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. నేపాల్ రాజధాని కఠ్మాండులో జరుగుతున్న బిమ్‌స్టెక్ నాలుగో సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. ఉగ్రవాదంపై పోరు, మాదక ద్రవ్యాల అక్రమరవాణా అడ్డుకట్టకు సభ్య దేశాల మధ్య అనుసంధానం పెరగాలని ఆకాంక్షించారు. వాణిజ్య, ఆర్థిక, రవాణా, డిజిటల్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు అవకాశాలున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో ఈ దేశాల మొత్తం వాటా 22 శాతం. జీడీపీ 2.8 ట్రిలియన్ డాలర్లు.

మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట

ఈ సమస్య ఒక దేశానికి సంబంధించిన శాంతిభద్రతల అంశం కాదు. దీనిని ఎదుర్కొనేందుకు మనమంతా ఏకం కావాలి' అని మోదీ పిలుపునిచ్చారు. తరచూ వరదలు, తుపానులు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తు సంభవించే హిమాలయాలు, బంగాళాఖాతం మధ్య బిమ్‌స్టెక్ దేశాలు ఉన్నాయని.. అందువల్ల మానవతా సాయం, విపత్తు సహాయ కార్యక్రమాల్లో సభ్య దేశాలు సహకారం, సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. 'శాంతి, శ్రేయస్సు, అభివృద్ధి కోసం ఏ ఒక్క దేశం ఒంటరిగా ముందుకు సాగలేదు. మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలి' అని ప్రధాని పేర్కొన్నారు.

డిజిటల్ సాంకేతికతలో సహకారం..

సభ్య దేశాల ఉమ్మడి లబ్ధి కోసం వ్యవసాయ పరిశోధన, స్టార్టప్స్ తదితర అంశాల్లో సదస్సు నిర్వహిస్తామని, బంగాళాఖాతం ప్రాంతంలోని కళలు, సంస్కృతి, ఇతర అంశాలపై పరిశోధన కోసం నలంద యూనివర్సిటీలో 'బే ఆఫ్ బెంగాల్ అధ్యయన కేంద్రం' ఏర్పాటు చేస్తామని చెప్పారు. డిజిటల్ సాంకేతికత రంగంలో శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్‌కు సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, మయన్మార్, థాయ్‌లాండ్‌కు సహకారాన్ని విస్తరిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని దేశాలతో అనుసంధానంలో ఈశాన్య రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఆ రాష్ట్రాల్లో చేపడుతోన్న శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాల్ని బిమ్‌స్టెక్ దేశాలకు విస్తరించవచ్చని చెప్పారు. NESAC'నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్ సెంటర్'లో చదివేందుకు బిమ్‌స్టెక్ సభ్యదేశాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, వృత్తి నిపుణులకు స్కాలర్‌షిప్

అందచేస్తామన్నారు. బిమ్స్‌టెక్ వేదికగా శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

Formed in 1997

Indian Foreign Secretary: Vijay Gokhale

India's Ambassador to Nepal Manjeev Singh Puri

Income-tax returns filed so far this year register 60 per cent rise compared to corresponding period last year

మంచు కరుగుదలను కొలిచేందుకు లేజర్ ఉపగ్రహం: ICESat-2

వచ్చేనెలలో నాసా ప్రయోగం

వాషింగ్టన్: ధ్రువ ప్రాంతపు ఐస్ ఎత్తులో వస్తున్న మార్పులను విస్పష్టంగా గుర్తించడానికి అత్యంత అధునాతన లేజర్ ఉపగ్రహాన్ని అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా' వచ్చే నెలలో ప్రయోగించనుంది. ICESat-2 అనే ఈ ఉపగ్రహం.. గ్రీన్‌ల్యాండ్, అంటార్కిటికాలో వ్యాపించి ఉన్న హిమంలో వార్షికంగా సరాసరిన వచ్చే ఎత్తులో మార్పును కొలుస్తుంది. ఎత్తులో వచ్చే స్వల్పస్థాయి తేడాలనూ ఇది పసిగడుతుంది. ప్రతి సెకనుకూ 60వేల కొలతలను తీసుకుంటుంది. ఆ ప్రాంతంలోని మంచు ఫలకాలు.. సముద్ర మట్టాల పెరుగుదలకు ఎంతమేర దోహదపడుతున్నాయో తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని నాసా పరిశోధకుడు మైఖేల్ ఫ్రెయిలిచ్ తెలిపారు. సాగరాలు, అడవులు సహా భూ ఉపరితలంపై ఎత్తులో తేడాలను ఇది నిర్ధరిస్తుందని చెప్పారు.

రష్యా నుంచి 450 కోట్ల డాలర్ల వ్యయంతో భారతదేశం కొనుగోలు చేస్తున్న ఎస్-400 క్షిపణులపై అమెరికాకు ఆందోళన

దేశాన్ని విమర్శిస్తే దేశద్రోహం కాదు-లా కమిషన్ అభిప్రాయం

దిల్లీ: 'దేశ ద్రోహం' అన్న నేరాన్ని పునః నిర్వచించాల్సి ఉంటుందని లా కమిషన్ అభిప్రాయపడింది. ఏదైనా అంశంపై దేశాన్ని విమర్శిస్తే అది దేశ ద్రోహం కిందకు రాదని పేర్కొంది. హింస, చట్టవ్యతిరేక మార్గాల ద్వారా ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి చేసే ప్రయత్నాలనే దేశ ద్రోహంగా పరిగణించాలని అభిప్రాయపడింది. భారత శిక్షా స్మృతిలోని 124ఏ సెక్షన్ దేశ ద్రోహం గురించి ప్రస్తావిస్తోంది. నాటి బ్రిటిష్ పాలనలో ఈ సెక్షన్‌ను పొందుపరిచారు. అయితే పదేళ్ల క్రితం

యునైటెడ్ కింగ్‌డం ప్రభుత్వం దేశద్రోహ చట్టాలను రద్దు చేసిందని పేర్కొంది. 'దేశాన్ని విమర్శించినంత మాత్రాన అది దేశద్రోహం కిందకు రాదు. విమర్శలకు స్థానం లేకపోతే స్వాతంత్ర్యం ముందునాటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు పెద్ద తేడా లేనట్టవుతుంది. సొంత చరిత్రను విమర్శించే హక్కు, నిందించే హక్కులు భావప్రకటన స్వేచ్ఛ కిందకే వస్తాయ'ని వివరించింది.

ముంబయి విమానాశ్రయం పేరు మార్పు: ముంబయిలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరు 'ఛత్రపతి శివాజీ మహరాజ్' అంతర్జాతీయ విమానాశ్రయంగా మారనుంది.

TS Current Affairs-ఇంటింటికి 'పోషణ అభియాన్'-హైదరాబాద్ : రాష్ట్రంలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, బాలికల్లో పోషకాహార లోపం అధిగమించేందుకు సెప్టెంబరు నెలను జాతీయ పోషకాహార మాసంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తెలిపింది. 'పోషణ అభియాన్'లో భాగంగా స్థానిక సంస్థల భాగస్వామ్యంతో నెలంతా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. సర్పంచులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పోషకాహారం ఆవశ్యకతపై ప్రచారం కల్పించనున్నారు. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. పోషకాహారలోపం లేని తెలంగాణను నిర్మించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు.

AP-తెలుగువ్యక్తికి అమెరికాలో ఫొటోగ్రఫీ అవార్డు-ఫొటోజర్నలిస్టు తమ్మా శ్రీనివాసరెడ్డి ఎంపిక: ఫొటోగ్రఫీ రంగంలో ఎనలేని సేవ చేసిన వారికి బహూకరించే ప్రతిష్ఠాత్మక హానరరీ ఎక్సలెన్స్ ఐయూఎస్‌ఎఫ్ అవార్డు, తెలుగు ఫొటో జర్నలిస్టు తమ్మా శ్రీనివాసరెడ్డిని వరించింది.ప్రస్తుతం ఆయన ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్‌కు అధ్యక్షుడు.

**కేరళ వరదలు: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు భారీ విరాళం**

ప్రయివేటురంగ దిగ్గజ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కేరళ వరద బాధితులకు భారీ సహాయాన్ని ప్రకటించింది. పదికోట్ల రూపాయల విరాళాన్ని అందిస్తున్నట్టు వెల్లడించింది. అలాగే కేరళలో వరదలకు గురైన 30 గ్రామాలను దత్తత తీసుకుంటున్నట్టు తెలిపింది.

**వాట్సాప్ 'ఆకాశవాణి' అవగాహన:**దేశంలోని చట్టాలకు లోబడి పనిచేయాలని, ఏదైనా సమస్య ఎదురైతే దానికి అమెరికా నుంచి కాకుండా భారత్ నుంచే సమాధానం ఇచ్చేలా ఆ సంస్థ ప్రతినిధి ఇక్కడే ఉండేలా, గ్రీవెన్స్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఇటీవలే వాట్సాప్

సీఈఓ క్రిస్ డానియల్స్‌ను  కేంద్ర ఐటీశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే వాట్సాప్ సంస్థ నకిలీవార్తల నియంత్రణ చర్యలతో పాటు ఆకాశవాణి (ఏఐఆర్) పరిధిలోని 46 హిందీ రేడియో స్టేషన్లలో గురువారం నుంచి అవగాహన, ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టింది. ముందుగా బిహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్తాన్, యూపీ, ఉత్తరాఖండ్‌ల వ్యాప్తంగా ఈ సర్వీసును ప్రారంభించి, రాబోయేరోజుల్లో ఇతర భారతీయ భాషల్లోనూ ఈ కార్యక్రమాలు చేపట్టనుంది. ‘మీరు, మేము కలిసి పుకార్లను నిర్మూలిద్దాం’ అంటూ 30 సెకన్ల కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ ప్రచార కార్యక్రమాల్లోభాగంగా తమకొచ్చే మెసేజ్‌లు ఏ మేరకు విశ్వసనీయమైనవో యూజర్లు తెలుసుకునేందుకు చిట్కాలతో పాటు ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు కారణమవుతాయని భావించే వాటిపైనా ఫిర్యాదు చేసే వీలు కల్పిస్తున్నారు.  ఢిల్లీకి చెందిన డిజిటల్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్ (డీఈఎఫ్)తో కలిసి వాట్సాప్ యూజర్లలో నకిలీవార్తలపై అవగాహన కల్పించే చర్యలు చేపడుతోంది. ఏదైనా సమాచారాన్ని లేదా వీడియోలను ఇతరులతో షేర్ చేసుకోవడానికి ముందే దాని విశ్వసనీయతను సరిచేసుకునే ఆవశ్యకతను తెలియజేస్తోంది

ఆసియా క్రీడల్లో అద్భుత రికార్డును కొనసాగిస్తూ 4X400మీ. రిలే పరుగులో **భారత మహిళలు** వరుసగా ఐదోసారి స్వర్ణం నెగ్గారు. గురువారం జరిగిన రేసులో హిమా దాస్, ఎంఆర్ పూవమ్మ, సరితాబెన్ గైక్వాడ్, విస్మయ కరోత్‌లతో కూడిన భారత బృందం 3ని. 28.72 సెకన్లలో రేసును పూర్తిచేసి విజేతగా అవతరించింది.

పురుషుల బృందానికి రజతం: పురుషుల 4X400 మీటర్ల రిలేలో భారత బృందం రజతం గెలుచుకుంది. కున్హు ముహమ్మద్, ధరుణ్ అయ్యసామి, మొహమ్మద్ అనస్, అరోకియా రాజీవ్‌లతో కూడిన బృందం 3 నిమిషాల 01.85 సెకన్లలో రేసును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచింది.

**1500 మీ. పరుగులో చిత్రకు కాంస్యం**

మహిళల 1500 మీటర్ల పరుగులో ఆసియా చాంపియన్ అయిన చిత్ర ఉన్నికృష్ణన్ ఏషియాడ్‌లో ఆ స్థాయి ప్రదర్శన కనబర్చలేకపోయింది. 4 నిమిషాల 12.56 సెకన్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కాంస్యంతోనే సంతృప్తి పడింది.

**డిస్కస్ త్రోలో సీమాకు** కాంస్యం:ఏషియాడ్ మహిళల డిస్కస్ త్రో డిఫెండింగ్ చాంపియన్, భారత వెటరన్ క్రీడాకారిణి సీమా పూనియా... ఈసారి కాంస్యంతో వెనుదిరిగింది.

vyoma.net


7 MONTHS CURRENT AFFAIRS MAGAZINE(2018)
FLAT
40%
OFF
JAN-JUL 2018 CURRENT AFFAIRS
DETAILED ARTICLES ON IMPORTANT ISSUES
1100 PRACTICE BITS
USEFUL FOR SI, CONSTABLE, GR-I,GR-II, VRO
WWW.VYOMABOOKS.COM